అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people



# అధిక ధరలకు అమ్మితే లైసెన్సులు రద్దు

- ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ పై కలెక్టర్ హెచ్చరిక
- రైతులకు ఇబ్బంది కలగకుండా తగినంత యూరియా నిల్వలు ఉంచాలని ఆదేశం

2

గురువారం 23, జూలై 2026 | సంపుటి : 03 | సంచిక : 154 | పేజీలు : 05 | వెల ₹5

# విప్లవాత్మక అడుగులు

## రూ.56 కోట్లతో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణకు శ్రీకారం

### పలు ఉపకేంద్రాలు, నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

- 'ఎల్ నినో' షాక్‌ను సమర్థవంతంగా తట్టుకున్న తెలంగాణ విద్యుత్ వ్యవస్థ
- దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్' సేవల ప్రారంభం
- టీజీఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో భట్టి సమీక్ష

**అక్షరదర్బార్, హనుమకొండ**

రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా రూ.56 కోట్లతో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. హనుమకొండలోని వాజ్పేయి కాలనీ, ఆర్ అండ్ బీ క్వార్టర్స్, విద్యుత్ నగర్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు, నూతన సర్కిల్ కార్యాలయ భవనానికి, కార్పొరేట్ కార్యాలయ ఐదో అంతస్తు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే డబుల్ బెడ్రూమ్ కాలనీలో కొత్తగా నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్, కార్పొరేట్ ఆఫీస్‌లోని అత్యాధునిక సమావేశ మందిరాన్ని ప్రారంభించారు

- మిగతా 3లో..






# కేంద్రం విధానాలపై కాంగ్రెస్ ధ్వజం

- డీసీసీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం, ధర్నా
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ, ప్రజాప్రతినిధులు
- 'నీట్' పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న భట్టి

**అక్షరదర్బార్, హనుమకొండ**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును అంధకారం చేస్తోందని, విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం డీసీసీ భవన్ వద్ద కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజుతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు.

- మిగతా 2లో..



# నిరుద్యోగులకు అండగా బీఆర్ఎస్

- ఘనంగా కేటీఆర్ బర్త్‌డే వేడుకలు
- కేటీఆర్ నిరుద్యోగ భరోసా' ఉచిత కోచింగ్ యాప్ ప్రారంభం

2



# ట్రాఫిక్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- స్కూల్, కాలేజీ బస్సులను నిలిపి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- తనిఖీల్లో 28 విద్యాసంస్థల బస్సులు పరిశీలన
- విద్యార్థుల భద్రతపై రాజీ పడేది లేదని సీపి వార్నింగ్

3

# కేంద్రం విధానాలపై కాంగ్రెస్ ధ్వజం

- డీసీసీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం, ధర్నా
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ, ప్రజాప్రతినిధులు
- 'నీట్' పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న భట్టి

**అక్షరదర్బార్, హనుమకొండ:**




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును అంధకారం చేస్తోందని, విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం డీసీసీ భవన్ వద్ద కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజుతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు.

### అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

దేశంలో సామాన్యులు, విద్యార్థుల తరఫున ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయించడం బీజేపీ అహంకారానికి పరాకాష్ట అని డిప్యూటీ సీఎం అన్నారు. ఇలాంటి అణచివేత చర్యలకు కాంగ్రెస్ భయపడదు. కోట్ల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న 'నీట్' పేపర్ లీకేజీ కావడం కేంద్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అన్యాయం చేస్తూ విద్యా మాఫియాకు కొమ్ముకాస్తున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని భట్టి డిమాండ్ చేశారు. అవినీతిమయంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని కేంద్రం వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షా విధానాన్ని తీసుకురావాలన్నారు.

### భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేతలు, ఈవీ శ్రీనివాస్ రావు, భట్టి శ్రీనివాస్ రావు, గ్రంధాలయ ఛైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ మేయర్ గుండు సుధారాణి, ఏనుమాముల మార్కెట్ ఛైర్ పర్సన్ పులి ప్రియాంక, కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నర్సింహా రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ నాసీర్ అహ్మద్, మరియు జిల్లా, మండల, డివిజన్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## పలిమెల పీఎస్ లో ఎస్పీ తనిఖీ

**అక్షరదర్బార్, పలిమెల:**

జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పలిమెల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు.



# అధిక ధరలకు అమ్మితే లైసెన్సులు రద్దు

- ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ పై కలెక్టర్ హెచ్చరిక
- రైతులకు ఇబ్బంది కలగకుండా తగినంత యూరియా నిల్వలు ఉంచాలని ఆదేశం

**అక్షరదర్బార్, భూపాలపల్లి**




జిల్లాలో రైతులకు ఎరువులు నిర్ణీత ధరలకే అందుబాటులో ఉండేలా పక్కా చర్యలు చేపట్టాలని, యూరియాను అధిక ధరలకు విక్రయించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, సహకార శాఖ అధికారులు, ఇఫ్కో, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫెర్టిలైజర్ హోల్‌సేల్ డీలర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎరువుల విక్రయాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా, నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించినా సదరు దుకాణాల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. సహకార సంఘాల ద్వారా పంపిణీ జిల్లాలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసేందుకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ద్వారా విక్రయాలను మరింత విస్తరించి రైతులకు వేగంగా ఎరువులు అందించాలని సూచించారు. మండలాల వారీగా ఎరువుల వినియోగంపై సమగ్ర నివేదికను అందించాలని పేర్కొంటూ, సాంప్రదాయ యూరియా స్థానంలో 'నానో యూరియా' వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. యూరియాను అక్రమంగా పక్కదారి పట్టించి ఇతర ప్రాంతాలకు తరలించడం, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అలా చేస్తే చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్, భూపాలపల్లి, మహదేవపూర్ ఏడీఏలు రమేష్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా బీఆర్ఎస్

- ఘనంగా కేటీఆర్ బర్త్‌డే వేడుకలు
- కేటీఆర్ నిరుద్యోగ భరోసా' ఉచిత కోచింగ్ యాప్ ప్రారంభం

**అక్షరదర్బార్, హనుమకొండ**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండలోని ఓ ఫంక్షన్ హాల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సహకార సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన 'కేటీఆర్ నిరుద్యోగ భరోసా' ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్‌ను పలువురు నేతలు ఆవిష్కరించారు. అనంతరం 50 కిలోల భారీ కేకును కట్ చేసి కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

### యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు, నియామకాల కోసం కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధిస్తే, 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పాత రోజులను తిరిగితీసుకొచ్చింది. నిరుద్యోగులు ఈ ఉచిత ఆన్‌లైన్ యాప్‌ను సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.

### నిరుద్యోగుల గొంతుకగా బీఆర్ఎస్

ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి వేలాది ఉద్యోగాలు ఇచ్చారని గుర్తుచేశారు. కేటీఆర్ చొరవతోనే టైర్-2 నగరాలకు బహుళజాతి కంపెనీలు వచ్చాయని, ప్రస్తుత రక్షక పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ గ్యారేజ్ ఎల్లప్పుడూ పనిచేస్తుందని అన్నారు.

### కాంగ్రెస్ అబద్ధాల పాలనను నిలదీయాలి

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ "బీఆర్ఎస్ హయాంలో 1,65,000 ఉద్యోగాలు ఇచ్చినా ఏనాడూ గొప్పలు చెప్పుకోలేదు. కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేస్తున్నాయి. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణం. గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, సాగునీరు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం." అన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ "నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రూపాయి కూడా ఇవ్వలేదు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పోరాడాలని అన్నారు.

### ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

కళాకారుల ఆటపాటలతో ఫంక్షన్ హాల్ కిటకిటలాడింది. కేటీఆర్ ఉద్యమ నేపథ్యంపై ప్రదర్శించిన ఏవీని చూసి పలువురు యువకులు, నిరుద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, నాగుర్ల వెంకన్న, మర్రి యాదవరెడ్డి, నేషనల్ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర, మాజీ కార్పొరేటర్లు, విద్యార్థి ఉద్యమకారులు, యువత పాల్గొన్నారు.



# ట్రాఫిక్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**స్కూల్, కాలేజీ బస్సులను నిలిపి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

**తనిఖీల్లో 28 విద్యాసంస్థల బస్సులు పరిశీలన**

**విద్యార్థుల భద్రతపై రాజీ పడేది లేదని సీఐ వార్నింగ్**


**అక్షరదర్బార్, హనుమకొండ**




విద్యార్థుల భద్రతే ధ్యేయంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. వరంగల్ అదనపు డీసీపీ (ట్రాఫిక్) రాయల ప్రభాకర్ రావు, ఏసీపీ (ట్రాఫిక్) టి సత్యనారాయణల ఆదేశాల మేరకు బుధవారం కాజీపేట ట్రాఫిక్ పోలీసులు ఆదాలత్ సెంటర్ సమీపంలో పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్యలో నిర్వహించిన ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా బస్సు డ్రైవర్లకు 'డ్రంక్ అండ్ డ్రైవ్' (డీడీ) పరీక్షలు నిర్వహించడంతో పాటు వాహనాల కండిషన్, పత్రాలను పరిశీలించారు. ఈ క్రమంలో మొత్తం 28 స్కూల్, కాలేజ్ బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వెంకన్న తెలిపారు.

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విద్యార్థుల సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకే ఈ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు సీఐ వెంకన్న వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం లేదా మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# రాహుల్ అరెస్టుపై కాంగ్రెస్ నిరసన

- పరకాలలో నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ..
- మోదీ దిష్టిబొమ్మ దహనం

అక్షరదర్బార్, పరకాల: ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నేతల అరెస్టులను ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణులు పరకాలలో బుధవారం నిరసన చేపట్టాయి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల బలప్రయోగం చేయడం తగదన్నారు.నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విప్లవాత్మక అడుగులు

**రూ.56 కోట్లతో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణకు శ్రీకారం**

**పలు ఉపకేంద్రాలు, నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

**'ఎల్ నినో' షాక్‌ను సమర్థవంతంగా తట్టుకున్న తెలంగాణ విద్యుత్ వ్యవస్థ**

**దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్' సేవల ప్రారంభం**

**టీజీఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో భట్టి సమీక్ష**




**అక్షరదర్బార్, హనుమకొండ**

రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా రూ.56 కోట్లతో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. హనుమకొండలోని వాజ్పేయి కాలనీ, ఆర్ అండ్ బీ క్వార్టర్స్, విద్యుత్ నగర్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు, నూతన సర్కిల్ కార్యాలయ భవనానికి, కార్పొరేట్ కార్యాలయ ఐదో అంతస్తు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే డబుల్ బెడ్రూమ్ కాలనీలో కొత్తగా నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్, కార్పొరేట్ ఆఫీస్‌లోని అత్యాధునిక సమావేశ మందిరాన్ని ప్రారంభించారు.

## 'ఎల్ నినో' ముప్పును తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

అనంతరం టీజీఎన్పీడీసీఎల్ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. 'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించేలా పీక్ డిమాండ్ 16,500 మెగావాట్లకు చేరిందని, అదే సమయంలో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని ప్రశంసించారు. రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదని, కేవలం ఈదురుగాలులు, వర్షాల వల్ల స్తంభాలు పడిపోయినప్పుడు మాత్రమే తాత్కాలికంగా ఆటంకాలు కలుగుతాయని స్పష్టం చేశారు.

– దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్'

విద్యుత్ అత్యవసర సమస్యల తక్షణ పరిష్కారం కోసం దేశంలోనే ప్రథమంగా 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్' సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. వైద్య రంగానికి 108 సేవలు ఎంత కీలకమో, విద్యుత్ రంగానికి ఈ అంబ్యులెన్స్‌లు అంతే కీలకమన్నారు. 1912 ఉచిత టోల్ ఫ్రీ నంబర్‌కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను జోడించామని, వినియోగదారులు ఫిర్యాదు చేయగానే ఆటోమేటిక్‌గా సమాచారం అంబ్యులెన్స్ సిబ్బందికి చేరి నిమిషాల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.

## ఉద్యోగులకు రూ.1.20 కోట్లతో ప్రమాద భీమా

విధి నిర్వహణలో అనుకోకుండా విద్యుత్ ప్రమాదానికి గురై ఉద్యోగులు, సిబ్బంది మరణిస్తే వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్ల భారీ ప్రమాద భీమా కల్పించినట్లు తెలిపారు. లైన్‌మెన్లకు, సిబ్బందికి అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించామన్నారు.

## ప్రభుత్వ సంక్షేమం, పారదర్శకత

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల ఉచిత విద్యుత్ బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు చెల్లిస్తోంది. 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే రూ.14,000 కోట్ల సబ్సిడీ నిధులను ప్రభుత్వం సకాలంలో విడుదల చేస్తోంది. వడ్డీ భారాన్ని తగ్గించి, డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సంస్థ సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, డీఎఫ్ఓ నిఖిల, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరకాలలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

**ఫీవర్ వార్డు, వ్యాక్సినేషన్, బ్లడ్ బ్యాంక్ తనిఖీ**

**మృతిచెందిన ఏఎన్ఎంకు నివాళి**

అక్షరదర్బార్,పరకాల: సీజనల్ వ్యాధుల నియంత్రణలో వైద్య, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. బుధవారం పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ఫీవర్ వార్డును పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలను సమీక్షించారు.గ్రామాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించే సమయంలో అవసరమైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, మరింత చికిత్స అవసరమైతే సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే రిఫర్ చేయాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని చెప్పారు.



## ఆరోగ్య సేవలపై సమీక్ష

నిర్మాణంలో ఉన్న పరకాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో, పీపీపీ యూనిట్‌లో నిర్వహిస్తున్న ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ విధానం, అందుబాటులో ఉన్న టీకాల వివరాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం బ్లడ్ బ్యాంక్‌ను సందర్శించి నిర్వహణపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఎన్ఎం మృతిపై సంతాపం

రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎం ముసుకే భారతి అకాల మరణం పట్ల డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ. అప్పయ్య ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్‌తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఆధునిక పరికరాల కొరకు

# ప్రతిపాదనలు పంపండి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- జిల్లా ప్రధాన ఆసుపత్రిని 200 పడకలకు పెంచేందుకు ప్రతిపాదనలు
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్ రాహుల్ శర్మ

**అక్షరదర్బార్, భూపాలపల్లి :**

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఆధునిక పరికరాల కొరకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రిని 100 నుండి 200 పడకల స్థాయికి పెంచడానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, డిప్యుటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని వెనక్కి రప్పించాలని కమిటీ తీర్మానించింది.

ఆసుపత్రిలో గైనకాలజీ, అనస్థీషియా వైద్యుల కొరత వల్ల సేవలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. బ్లడ్ బ్యాంక్ 24 గంటలూ అందుబాటులో ఉండాలని, చెడిపోయిన బ్లడ్ ఫ్రిజ్‌లకు వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా జరిగేలా చూడాలని, జనరేటర్లకు డీజిల్ అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

అంబులెన్సులకు మరమ్మతులు చేయించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

ఆసుపత్రిలోని అంబులెన్సులకు తక్షణమే మరమ్మతులు చేయించాలని, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఎంఆర్ఐ సేవలకు టెక్నీషియన్ నియామకానికి, యుడిఐడి గది ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

